

శ్రీహనుమాన్ కరాటే అసోసియేషన్ విద్యార్థికి పతకం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

హైదరాబాద్‌లో సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన జాతీయస్థాయి ఓపెన్ కరాటే టోర్నీలో జిల్లా కేంద్రానికి చెందిన శ్రీహనుమాన్ కరాటే. యోగా అసోసియేషన్ విద్యార్థి ప్రతిభచాటినట్లు ఫౌండర్, సీనియర్ మాస్టర్ కె.వెంకటేశ్ తెలిపారు. ఈ టోర్నీలో విద్యార్థి రామ్ చరణ్ కటాస్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థికి మాస్టర్ వెంకటేశ్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
మంగళవారం 30 మే 2023

విద్యుత్‌షాక్‌కు పశువు మృత్యువాత

నవతెలంగాణ - బాలానగర్

విద్యుత్‌షాక్ కు గురై ఓ పశువు మృత్యువాత పడిన సంఘటన రాజాపూర్ మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కటికే రామచందర్ అనే రైతుకు చెందిన పశువు సోమవారం ఉదయం 7.30 గంటల సమయంలో మేత మేసేందుకు వెళ్లగా అక్కడ ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్తు షాకు తగిలి మృతి చెందినట్లు తెలిపారు.విద్యుత్ షాక్ కు గురై మృత్యువాత పడ్డ పశువుకు దాదాపు 70000 ఉంటుందనిసంబంధిత అధికారులు, ప్రభుత్వం స్పందించి మృతి చెందిన పశువుకు నష్టపరిహారం చెల్లించాలని రైతు కటికె రామచందర్ కోరుతున్నారు.

దుక్కులు సిద్ధం

- రుతుపవనాల కోసం ఎదురుచూపులు
- సిద్ధం కానీ వ్యవసాయ ప్రణాళిక
- విత్తనాలు ఎరులపై మీమాంస
- ఖరీఫ్ రైతు బంధు పై నిర్ణయం కరువు
- పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారస్తుల వైపు



ఖరీఫ్ సాగుకు రైతన్న సిద్ధం అయ్యాడు.ఇప్పటికే మెట్ట పొలాలలో దుక్కులు దున్ని విత్తనం వేయడానికి సంసిద్ధంగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళికను నేటికీ ప్రకటించలేదు. విత్తనాలు ఎరువులు యంత్ర సామాగ్రి తదితర ఏర్పాట్లపై నిర్ణయం తీసుకొలేదు. ఋతుపవనాలు ప్రవేశిస్తే మరో రెండు రోజుల్లో విత్తనాలు వేసే అవకాశాలున్నాయి. ఇప్పటివరకు రైతుబంధు పంట రుణం, రుణ సహాయం తదితర అంశాలపై ప్రభుత్వం నుంచి ఏ నిర్ణయం జరగలేదు. ఇప్పటికైనా వ్యవసాయ రంగంపై దృష్టి సారించి సాగుబడికి ఏర్పాట్లు పూర్తి చేయాలని రైతు సంఘాలు కోరారు.

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వర్షాధార మీద సాగయ్యే పంటలకు గడువు ఇక రెండు రోజులే మిగిలింది జూన్ వచ్చిందంటే పత్తి జొన్న, మొక్కజొన్న, ఆముదం పట్టణం సాగు చేస్తారు. అయితే ప్రభుత్వం నుంచి మాత్రం సాగుపై ఎటువంటి నిర్ణయం లేదు. వ్యవసాయ పనులు మొదలవుతున్నాయి. అంటే విత్తనాలు ఎరువులు పంట రుణాలు యాంత్రిక సహాయం తదితర వాటిని రైతులకు అందుబాటులో ఉంచాలి. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఇస్తున్న రైతుబంధు పై నేటికీ ఒక ప్రకటన రాలేదు. బ్యాంకుల నుంచి సహాయం సైతం మొదలు కాలేదు.2018 కంటే ముందు తీసుకున్న లక్షలు లోపు పంట రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు.నాలుగేండ్లు పూర్తయిన రూ. 25వేలు మాత్రమే మాఫీ చేశారు. ఇంకా రూ. 75వేల మాఫీ చేయాల్సింది. అనేక మంది రైతులు రుణమాఫీ అవుతుందని బ్యాంకుల్లో అప్పు చెల్లించలేదు. దీంతో బ్యాంకులు రైతులకు అప్పు ఇవ్వ డానికి నిరాకరిస్తున్నాయి.ఇక రైతుబంధు పథకం సైతం అమలు చేయడం లేదు. రైతుబంధు ఎకరానికి ఐదువేలిస్తే కొంతైనా ఊరట కలుగుతుందని పలువురు అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రధానమంత్రి కిసాన్ పథకం సైతం అమలు కావడం లేదని ఆరోపించారు. దీంతో రైతులు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారు.



వడ్డీ వ్యాపారస్తుల వైపు రైతన్న చూపు

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయం అమలు కాకపోవడం వల్ల రైతులు పంట పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారు.ఇతను తప్పితే దిగుబడి రాదన్న దిగులుతో రైతులు ఫర్టిలైజర్ వ్యాపారస్తులను వడ్డీ వ్యాపారస్తులను గ్రామాల్లో పెద్ద రైతుల దగ్గర మూడు రూపాయల మిత్తికి తెచ్చి పంటలను సాగు చేసుకునే పరిస్థితి నెలకొన్నది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పంట ప్రణాళికను ప్రకటించి రైతులను అన్ని విధాల ఆదుకునేలా చర్యలుతీసుకోవాలని ప్రజాసంఘాలు, రైతులు, రైతు సంఘాలు కోరారు.

ఖరారు గాని ప్రణాళిక

పంట సాగు ప్రణాళిక తయారు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఖరీఫ్ సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి రైతులకు ఏ సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. విత్తనాలు ఎరువులు యంత్రాలు అందుబాటులో ఉంచాలి.

అయితే ఇప్పటివరకు సాగుకు సరిపడే విత్తనాలు గాని, ఎరువులు గాని మార్కెట్లో అందుబాటులో లేవనే విషయం తెలుస్తుంది. చిరుధాన్యాలైన పెసర కంది మినుము నువ్వులు వంటి విత్తనాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. ప్రధాన పంటైన జొన్న సాగును చేయడానికి రైతులకు అవగాహన కల్పించాల్సి ఉంది. పక్కనే పాలెం పరిశోధనాలయం ఉన్నప్పటికీ ఆధునిక వ్యవసాయ సాగుకు ప్రజలను చైతన్యం చేయడంలో పూర్తిగా విఫల మవుతున్నారు.

పంట సాగుపై అవగాహన కల్పించాలి

రాష్ట్ర ప్రభుత్వం సాగుబడి పై చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా చిరుధాన్యాలు ఆహార పంటల సాగుపై చైతన్యం కలిగించి ఉత్పత్తులను పెంచాల్సిన అవసరం ఉంది. విత్తనాలను మార్కెట్లో సిద్ధంగా ఉంచాలి.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతుబంధు పథకం, సబ్సిడీలను వెంటనే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి.

శ్రీనివాసులు,
రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్

ఉచిత కరాటే శిక్షణ శిబిరం పోస్టరావిష్కరణ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ రోడ్ స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న వేసవి 25వ ఉచిత కరాటే శిక్షణ శిబిరం పోస్టర్లను ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలో రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. గత 25 సంవత్సరాల నుంచి వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరం అందజేస్తున్న మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రిని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా కింగ్ షోటో కాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరం ముగింపు వేడుకలను వచ్చే నెల 4వ తేదీన జిల్లా కేంద్రంలోని హెచ్ బి ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వేసవి కరాటే శిక్షణ శిబిరంలో భాగంగా వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. వాటిలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నరసింహులు, కింగ్ షో టో కాన్ కరాటే క్లబ్ సభ్యులు లక్ష్మణ్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

బాలానగర్ : నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటూ వారిని ఆదుకుం టుందని రాజాపూర్ గ్రామ సర్పంచ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు కొప్పెరి బచ్చిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో టిఫిన్ సెంటర్ కోసం రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన బైండ్ల సుగుణమ్మకు ఎస్సీ కార్పొరేషన్ లోన్ కింద 50 వేలు మంజూరు అయినట్లు సర్పంచ్ బచ్చిరెడ్డి తెలిపారు. సోమవారం రాజాపూర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సంబంధిత చెక్కును సుగుణమ్మకు అందజేసినట్లు సర్పంచ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ రుణం కింద 100శాతం సబ్సిడీ అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఎస్సీ కార్పొరేషన్ కింద మంజూరైన చెక్కును తీసుకున్న సుగుణమ్మ సంతోషం వ్యక్తం చేస్తూ రాజాపూర్ సర్పంచ్ బచ్చిరెడ్డికి, జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి,ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో ఎంపీఓ వెంకట్రాములు, ఎంపీడీవో లక్ష్మీదేవి కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలూరులో రైతు వేదిక ప్రారంభం

- మున్సిపాలిటీ లో లబ్ధిదారుల ఎంపిక

నవతెలంగాణ- జడ్చర్ల



తెలంగాణ వచ్చాకే పల్లెలు అభివృద్ధి చెందాయని, గ్రామాల్లో పారిశుధ్యం మెరుగైందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఆలూరు గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. రూ.28.00 లక్షలతో అత్యాధునికంగా తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలను ,నూతనంగా నిర్మించిన రైతు వేదికను ఆయన ప్రారం భించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వరాష్ట్రంలోనే మన పండుగలకు సంస్కృతికి గుర్తింపు లభించిందన్నారు.అదేవిధంగా మన ఊరు మనబడి పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది పాఠశాలలను సకల హంగులతో తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. అర్హులైన వారికే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు : వచ్చేనెల ప్రభుత్వం పేదల కోసం నిర్మించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం మున్సిపాలిటీ పరిధిలోని 18,19వార్డుల్లో పర్యటించి ప్రజల అవసరాలను తెలుసుకోవడంతో పాటు డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను ఎంపిక చేశారు. నిజమైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందాలని అందుకనే గత నెల రోజుల నుంచి పట్టణంలో అన్ని కాలనీలు పర్యటిస్తూ అర్హులైన లబ్ధిదారులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవిందర్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, కమిషనర్ షైక్ మహమ్మద్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర

- గగ్గలపల్లిలో భట్టికి భారీ ఘన స్వాగతం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 74 రోజు సోమవారం ఉదయం తాడూరు మండల కేంద్రం నుంచి గగ్గలపల్లి, మంతటి క్రాస్ రోడ్, మంతటి గ్రామానికి మధ్యాహ్నం చేరుకున్నారు. తాడూర్ గ్రామం నుంచి పాదయాత్రగా వెళుతున్న భట్టి విక్రమార్క వద్దకు వస్పరి ఎల్లమ్మ, ఆమె భర్త వస్పరి పర్వతాలు వచ్చి.. నా బిడ్డను చంపేశారు.. ఇచ్చిన భూమిలోకి మమ్మల్ని రానివ్వడం లేదు.. తాహశీల్దార్ మాకు కొత్త పాస్ బుక్కులు ఇవ్వడం లేదు.. అచ్చంపేట ఎమ్మెల్యే వారికి అండగా ఉన్నాడు.. మీరే మమ్మల్ని కాపా డాలంటూ.. వినతిపత్రం ఇచ్చారు. అంతా విన్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ మేలు జరుగుతుందని హామీ ఇచ్చారు. బాధితులతో భట్టి విక్రమార్క మాట్లాడుతున్న సమయంలో బస్సులో వెళుతున్న ప్రయాణికులు ఆసక్తిగా సీఎల్పీ నేతను గమనిస్తుండడం విశేషం.

మేము ఉపాధి కూలీలం : మాకు మూడు నెలలకోసారి డబ్బులు ఇస్తున్నారు. పని చేసే సమయంలో కనీసం సౌకర్యాలు కూడా ఉండడం లేదు. మీరే చూడండి.. ఇక్కడ ఎలా పనిచేస్తున్నామో అని తాడూర్ గ్రామానికి చెందిన ఎం.డీ. పాషా, నూర్ బీ, తస్లీమా, శ్రీలత, మైమూదాలు భట్టి విక్రమార్కకు చెప్పారు. అంతేకాక ఇండ్లు లేవు.. మేము నిరుపేదలం.. రేషన్ షాపులో ఇచ్చే బియ్యం కూడా బాగుండడం లేదని వారు భట్టి విక్రమార్కకు చెప్పారు. అంతా విన్న భట్టి విక్రమార్క వచ్చే ఇందిరమ్మ రాజ్యంలో మీకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.

గగ్గలపల్లి:మహాపాదయాత్రికుడికి మంగళహారతులు పట్టి.. ఆడబిడ్డలు, అక్కచెల్లెమ్మలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

రైతుల పక్షపాతి లక్ష్మా రెడ్డి



బాలానగర్ : కేసీఆర్ రైతుల పక్షపాతి లక్ష్మా రెడ్డిఅడుగు జాడల్లో నడిచి ఎల్లపుడు రైతు లకి అండగా నిలవడమే లక్ష్యమని ఉమ్మడి బాలానగర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నేనావత్ రజిని జగన్ నాయక్ అన్నారు. సోమవారం బాలానగర్ రైతు వేదక పెద్దాయపల్లి . మొదంపల్లిలో ఉమ్మడి బాలానగర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నేనావత్ రజిని జగన్ నాయక్ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి బాలానగర్ మండల వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భర్త జగనాయక్, డైరెక్టర్ మోహన్ రెడ్డి,బోయ శ్రీశైలం,మనోహర్ రెడ్డి,కృష్ణయ్య గౌడ్, మల్లేష్ గౌడ్, కాగుల నర్సింలు,సింగిల్ విండో డైరెక్టర్ గుడిసెల యాదయ్య,రాములు నాయక్,, మొదంపల్లి గ్రామ సర్పంచ్ సువర్ణ గురుపాదం,మాజీ డైరెక్టర్ శివానంద్ రెడ్డి,ఉప సర్పంచ్ లతీఫ్, సెక్రటరీ వనిత రెడ్డి, ఏ ఈ ఓ సుష్మిత,వార్డు మెంబర్ స్వామి,మొదం పల్లి టీఆర్ఎస్ అధ్యక్షులు సత్యనారాయణ,మాజీ ఉపసర్పంచ్ సుధాకర్, బాలయ్య, శంకర్ నాయక్,రైతులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

పిడుగు పడి కాడెద్దు మృతి

మిడ్జిల్ : పిడుగు పడి కాడెద్దు మృతి చెందిన సంఘటన మండలం లోని వల్లపు రావు పల్లి గ్రామంలో సోమవారం జరిగింది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వల్లపు రావు పల్లి గ్రామానికి చెందిన వెంకట్రాములకు చెందిన కార్డు తన వ్యవసాయ పొలంలో కాడెద్దు ఉండగా సాయంత్రం ఈదురుగాళ్లు పిడుగు పడటతో కాడేద్దు అక్కడే అక్కడికక్కడే మృతి చెందింది. కాడేది విలువ దాదాపు 80000 వరకు ఉంటుందని పిడుగు పడి కాడెద్దు మృతి చెందడంతో రైతు కన్నీరు మున్నీరయ్యారు. ప్రభుత్వపరంగా రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ముస్లిం యువతీ వివాహానికి ఆర్థిక సాయం

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ అబ్దుల్లా కూతురు నాజీరిన్ బేగం వివాహానికి 10,000/- రూపాయలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింహులు, బీఆర్ఎస్ పార్టీ మండల్ ఉపఅధ్యక్షులు రాచమల్ల యాదగిరి, అభిమన్యు యువసేన మండల్ ఉపాధ్యక్షులు సున్నపు శ్రీనివాస్, విజయ్ కుమార్, నాజీమ్ బేగ్, రమేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై విచారణ జరిపించాలి

మహబూబ్ నగర్ : మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వం తరఫున మంత్రి శ్రీనివాస్ గౌడ్ సిపిఐ పార్టీకి ఇచ్చిన 17 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ హన్వాడ మండల కార్యదర్శి శంకర్ కోరారు. సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు సందర్భంగా ఏవో ప్రేమ్ కుమారుకు వినతి పత్రం అందించారు.

అక్రమంగా భూపట్టా చేసుకున్న వారిపై చర్య తీసుకోవాలి

- పెద్దమటూర్ గ్రామ రైతులు ఏఓకు వినతి

చిన్నాంబావి : అక్రమంగా భూ పట్టా చేసుకున్న వారిపై చర్య తీసుకోవాలని పెద్దమటూర్ గ్రామ రైతులు అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓకు పెద్దమటూర్ గ్రామ రైతులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు కే.శివన్న మాట్లాడుతూ పెద్దమటూర్ గ్రామంలో సర్వే నెంబర్ 98,78 ప్రభుత్వ భూమి అని తెలిపారు. సర్వే నెంబర్ 98,78 ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన జే.బాలయ్య భార్య చిట్టమ్మ, నాగేంద్రమ్మ భార్త శాలయ్య పేర్ల మీద అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపించారు. సర్వే నెంబర్ 98,78 భూముల నుంచి కింది 100 ఎకరాల పొలాలకు పోవడానికి బాట కలదని గుర్తుచేశారు. అక్కడే ఎస్సీ కార్పొరేషన్ నుంచి ఎస్సీలకు ఇచ్చిన మూడెకరాల భూమి కలిగిన రైతులకు కూడా బాట ఉందన్నారు. అక్రమంగా భూ పట్టా చేసుకున్న జె.బాలయ్య భార్య చిట్టెమ్మ, నాగేంద్రమ్మ భర్త శాలయ్య ... భూమి కల్పించి రైతులకు బాట కల్పించాలని పెద్దమటూర్ గ్రామ రైతులు కోరారు.కార్యక్రమంలో రైతులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దశాబ్ది ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం : మంత్రి



మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడి జూన్ 2 తో 10 ఏళ్ల నిండుతున్న సందర్భంగా నాటి ఉద్యమ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర కోసం పోరాటం చేసిన నేటి సీఎం కేసీఆర్ సూచనలు, ఆదేశాల మేరకు జూన్ 2 నుండి 22 వరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను తీసుకు వచ్చామన్నారు. ఈ 9 సంవత్సరాలలో తెలంగాణ వివిధ అంశాలలో దేశానికే ఆదర్శంగా నిలబడి జాతీయ స్థాయిలో సింహభాగాన్ని ఆక్రమించిందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తొమ్మిదేళ్లలో సాధించిన విజయాలను ప్రతి ఒక్కరికి తెలియజెప్పేలా ఉత్సవాలను నిర్వహించాలన్నారు. గ్రామీణ ప్రజలతో పాటు, పట్టణాల్లోని వారు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరి సహకారంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులతో సోమవారం మహబూబ్ నగర్ సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.గతంలో పాలమూరు కూలీలు అంటే ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి అని, అలాంటిది ఈరోజు అన్ని రాష్ట్రాల నుండి మహబూబ్ నగర్ కు వలస వస్తున్నారని తెలిపారు. 9 ఏళ్లలో అన్ని రంగాలలో జిల్లా ఎంతో ప్రగతిని సాధించిందన్నారు. ఉపాధితో పాటు, ఉద్యోగం, వ్యవసాయం, వైద్యం, కలెక్టరేట్ల నిర్మాణం, మెడికల్ కళాశాల తదితర ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గతంలో కలెక్టర్లు, పరిపాలన అంటే తెలిసేది కాదని... ఇప్పుడు కేవలం అర గంటలో జిల్లా కలెక్టర్లను కలిసే అవకాశం సీఎం కేసీఆర్ కల్పించారన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు, పారిశ్రామిక రంగం, వ్యవసాయం ఇలా అనేక రంగాలు అభివృద్ధిలో ముందున్నాయన్నారు. 2014కు పూర్వం తెలంగాణ, 2014 తర్వాత తెలంగాణను కళ్లకు కట్టినట్టుగా ప్రజలందరికీ తెలియజేసే బాధ్యత ప్రజాప్రతినిధులతో పాటు, అధికారులందరిపై ఉందని ఆయన అన్నారు. ఉత్సవాలలో భాగంగా రోజువారి నిర్వహించే కార్యక్రమాలపై మంత్రి శ్రీనివాస్ గౌడ్ పలు సూచనలు చేస్తూ... ఉత్సవాలను అధికారులు తమదిగా భావించి నిర్వహించాలన్నారు. సంబంధిత శాసన సభ్యులు ఇతర ప్రజాప్రతినిధుల సమ్మతితో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అన్ని శాఖలు గత తొమ్మిది సంవత్సరాలలో సాధించిన ప్రగతిని నివేదికల రూపంలో తయారు చేయాలని, ఈ సమాచారం మొత్తం జూన్ 2 లోపు ప్రజాప్రతినిధులందరికీ సమర్పించాలని ఆదేశించారు. తెలంగాణ రైతు దినోత్సవం మొదలుకొని జూన్ 22 న నిర్వహించే అన్ని కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. తెలంగాణ సాహిత్య దినోత్సవం సందర్భంగా కవులను, కళాకారులను సత్కరించాలన్నారు. ప్రతి శాఖ ఉత్సవాలను ఒక ఛాలెంజ్ గా తీసుకొని పనిచేయాలని ఆయన కోరారు. తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఎస్ రాజేందర్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి, మహబూబ్ నగర్, నారాయణ పేట జిల్లా పరిషత్ చైర్ పర్సన్లు స్వర్ణ సుధాకర్ రెడ్డి, వనజ, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాల్యా నాయక్, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్, కలెక్టర్లు జి.రవినాయక్ కె శశాంక, ఎస్పీ కె నరసింహ, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, డీసీసీబీ ఇంఛార్జి చైర్మన్ కే. వెంకటయ్య, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్ పర్సన్లు కే.సీ నర్సింహులు, బస్వరాజు, లక్ష్మి, అడిషనల్ కలెక్టర్లు సీతారామారావు, మయాంక్ మిట్టల్, అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రైతంగానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట : మంత్రి నిరంజన్ రెడ్డి



అచ్చంపేట రూరల్ : రైతంగానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందని వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజుతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జూన్ 6వ తేదీన జిల్లా కలెక్టరేట్ పోలీసు భవనాల ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు విచ్చేస్తున్నారని, ఈ యొక్క కార్యక్రమానికి మన అచ్చంపేట నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి మాట్లాడుతూ కే ఎల్ ఐ పరిధిలోని రైతులు సంతోషాలతో గడుపుతున్నారని, సాగుకు వినియోగం ఉన్న భూములకు సాగునీరు, ఉమామహేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఫేజ్ -1, ఫేజ్ -2 దశలలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రాజెక్టు విషయంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు ప్రతి ఒక్కరం అండగా నిలబడతాం అని అన్నారు. అచ్చంపేటకు రాబోయే రోజుల్లో విద్యాసంస్థలు, పరిశ్రమలు వస్తాయని తెలిపారు. గత 70 సంవత్సరాలు పాలించిన నాయకులు గతంలో ఏమి సాధించలేదనీ, టిఆర్ఎస్ ప్రభుత్వం 9సంవత్సరాల కాలం లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ పథకాలలో ముందుంజలో దూసుకెళ్తుందని అన్నారు. దశాబ్ద ఉత్సవాలను ఘనంగా నిర్వహించు కుందామనీ తెలంగాణలో హ్యాట్రిక్ విజయాన్ని ఎవరు ఆపలేరు అని అన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ప్రత్యేక ఉద్యమం చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదని గుర్తుకు చేశారు. నేను పుట్టింది ఇక్కడే కాకపోయినా అచ్చంపేట ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం, కర్తవ్యం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బద్నాం చేయడానికే బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కంకణం కట్టుకున్నాయని, ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన రేవంత్ ఇప్పుడు ప్రజలకు మాయమాటలు చెబుతు ఉన్నాడని ఎద్దేవా చేశారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాలమూరు జిల్లా సస్య శ్యామలం అవుతుందన్నారు. ఏదుల రిజర్వాయర్ అద్భుతమైన విజయఘట్టం అని అన్నారు. అచ్చంపేట రైతంగాన్ని పచ్చదనం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అచ్చంపేట ప్రాంత అభివృద్ధికి అందరం కలసికట్టుగా పనిచేద్దాం అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సమ న్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మున్సి పల్ చైర్మన్ నరసింహ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- వీవోఏ లను ధర్నాకు వెళ్లకుండా అరెస్టులకు పాల్పడడం దారుణం
- సీఐటీయూ ఖండన



మహబూబ్ నగర్ : అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.సోమవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ లో ధర్నాకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చి హైదరాబాదు వెళ్లకుండా వీవోఏ లను సీఐటీయూ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని సీఐటీయూ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ చర్యను పోలీసులు ప్రభుత్వం మానుకోకపోతే ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని తెలిపారు.సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య లను ,నవాబ్పేట జడ్చర్ల, మిడ్జిల్ మండలాల్లో వివో ఏ లందరినీ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం ప్రభుత్వానికి తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా పార్క్ లో ధర్నా చేయుటకు అనుమతి ఇచ్చి రాతపూర్వకంగా పర్మిషన్ ఇచ్చి వివోఏలు ధర్నాకు వెళ్లకుండా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడము ప్రభుత్వ ధమన నీతిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పద్ధతులు మానుకోవాలని పోలీసు రాజ్యంగా మార్చరాదని ,ప్రజాస్వామిక హక్కులను కాపాడాలని కోరారు. సీఐటీయూ నాయకులను కురుమూర్తి,తెలుగు సత్తయ్యలను అరెస్టులు చేయడాన్ని, వివోఏల నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు.

మిడ్జిల్ : వీవోఏలా న్యాయమైన డిమాండ్ల కోసం 40 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోలేదని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హైదరాబాదు వెళ్తుంటే పోలీసులు ఇంటింటికి వచ్చి అరెస్టు చేసి స్టేషన్ తరలించితే ఉద్యమాలను ఆపలేరని వివోఏల సంఘం నాయకురాలు అన్నారు. సోమవారం ఈవోలను అరెస్టు చేసి ఎస్సై రామ్లాల్ నాయక్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. వివో ఎలా గుర్తింపు కార్డులు ఇవ్వాలని సర్ప్ నుండి సెల్ఫ్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని ఒకే రకమైన యూనిఫామ్ ఇవ్వాలని వివోఏల కనీస వేతనము 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య భీమా కల్పించాలని మహిళా సంఘాలకు అభయస్తం డబ్బులు ఇవ్వాలని ఐదు సంవత్సరాల నుండి పావలా వడ్డీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు అరెస్ట్ అయిన వివోఏలు సరిత దేవమణి మంజుల గీత అంజమ్మ శివలీల భాగ్య, కల్పన, చెన్నయ్య, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించాలి



వనపర్తి : ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టరేట్ పాలనాధికారి ఎల్. రాజేందర్ గౌడ్ జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం ఐ.డీ.ఓ.సీ. ప్రజావాణి సమావేశ మందిరంలో ఆయన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తుదారుల నుంచి వచ్చిన 78 ఫిర్యాదులను స్వీకరి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారుల నుంచి అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు జె. కె.మోహన్, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాలను ..
విద్యుత్ దీపాలతో అలంకరించాలి



వీపనగండ్ల : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఎంపీడీవో కథలప్పకు కేవీపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ మండల కార్యదర్శి మురళి మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ప్రకారం చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమని, ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుతున్న సందర్భంగా రాష్ట్రంలోని అంబేద్కర్ విగ్రహాలను విద్యుత్ దీపాలతో అలంకరించి విగ్రహాలకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడు శరత్, అంబేద్కర్ యూత్ మీసాల సహదేవుడు , పాము రాము పాల్గొన్నారు.

దశాబ్దీ ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి

- ప్రభుత్వప్రధాన కార్యదర్శి శాంతకుమారి





నవతెలంగాణ - వనపర్తి

జూన్ 2వ నుంచి 21 రోజుల పాటు నిర్వహించనున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహిం చాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి కలెక్టర్లకు ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి తెలంగాణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అన్ని జిల్లాల కలెక్టర్లతో ఉత్సవాల ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ జూన్ 2వ తేదీన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం9.00 గంటలకు జాతీయ పతాకావిష్కరణ కార్య క్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. జిల్లాలోని అన్ని రైతు వేదికలకు మామిడి తోరణాలు, విద్యుత్ దీపాలంకరణతో అందంగా అలంక రించి సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. జూన్3న తెలంగాణ రైతు దినోత్సవం నిర్వహించడం జరుగుతు ందన్నారు. జూన్ 4న సురక్షా దినోత్సవంలో భాగంగా ర్యాలీ, బ్లడ్ డొనేషన్ క్యాంప్, షీ టీమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలి పారు. 21 రోజుల పాటు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలకు ప్రతిరోజూ ఒక శాఖ తరఫున ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 3న రైతు దినోత్సవం, 8న ఊరూరా చెరువుల పండగలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ విజయవంతం చేయడానికి మండలస్థాయి నోడల్ అధికారులు, కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో దశాబ్ది ఉత్సవాలలో ప్రజాప్రతినిధులు, ప్రజలను భాగస్వాములను చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. హోర్డింగ్ లు, ఫ్లెక్సీ లు కరపత్రాలు, పోస్టర్లు ద్వారా విస్తృత ప్రచారం చేయనున్నట్లు వివరించారు. సురక్ష దినోత్సవం, తెలంగాణ విద్యుత్ విజయోత్సవం కార్యక్రమాలను నియోజకవర్గాల వారీగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక జిల్లాలో జరిగిన పారిశ్రామిక అభివృద్ధి, సాగునీటి విజయం, చెరువుల పూర్వ వైభవం సాధించిన అభివృద్ధి తదితర అంశాల వారీగా జరిగే ఉత్సవాలను పురస్కరించుకుని అధికారులకు తగు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. తెలంగాణ సాహిత్య దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో కవి సమ్మేళనం నిర్వహించి కవులు, కళాకారులను సన్మానిస్తున్నట్లు పేర్కొన్నారు. జూన్ 12 వ తేదీన పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు.13న మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా మహిళల కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మహిళలు, మహిళా అధికారులతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం రోజున అన్ని గ్రామ పంచాయతీల్లో ఉదయాన్నే ర్యాలీలు నిర్వచించి, జెండాలు ఎగురవేయడం జరుగుతుందన్నారు.గ్రామ పంచాయతీలలో వచ్చినార్పును వివరిస్తూ పూర్వపు గ్రామ పంచాయతీలు, ప్రస్తుతం సాధించిన అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో (58) విద్యుత్ సబ్ స్టేషన్ లు ఉన్నాయని, (133) మత్స్య సహకార సంఘాలు ఉన్నాయని వివరించారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో "సఫాయన్న - సలామన్న" అనే నినాదంతో బ్యానర్ లతో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్తమ ప్రజా ప్రనిధులను ఆ రోజు సన్మనించుకోనున్నట్లు తెలిపారు. జూన్ 2 నుంచి జూన్ 22 వరకు (21) రోజుల పాటు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నుంచి అమరుల సంస్మరణ దినోత్సవం వరకు ప్రజలు, ప్రజాప్రతినిధులను, అధికారులు, మీడియా ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ ఉత్స వాలను విజయవంతం చేయడం జరుగు తుందని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఉన్నత స్థాయి అధికారులు, వనపర్తి నుంచి అద నపు కలెక్టర్ (రెవెన్యూ) డీ. వేణుగోపాల్, ఆర్.డీ. ఓ. పద్మా వతి, డీ.ఆర్.డీ. ఓ. నరసింహులు, డీపీఓ. సురేష్ కుమార్, వివిధ శాఖల అధికారులు, మునిసిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, డీఎస్పీ. ఆనంద రెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

గొర్రెల పెంపకందారులకు అవగాహన సదస్సు



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో గోపాలకృష్ణ గొర్రెలు, మేకల పెంపకం దారులు సహకార సంఘంలోని సభ్యులకు సోమవారం రెండో విడత గొర్రెల పెంపకం ప్రారంభమవుతున్నందున లబ్దిదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు వాటా చెల్లింపు, పథకం వివరాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, , వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, జిల్లా యాదవ చైర్మన్ కురుమూర్తి, డైరెక్టర్ రాజేష్ ,స్థానిక గొర్రెల సంఘం అధ్యక్షుడు చంద్రయ్య, డాక్టర్ కే శ్రీనివాసులు, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కే రమేష్ ,జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ నిర్మల, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, గొర్రెలు, మేకల పెంపకం దారులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

వీపనగండ్ల : ఆయిల్ ఫామ్ తోటలకు ఈ నెల 31 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల ఉద్యాన శాఖ అధికారి కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన రైతులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఎకరాకు రూ. 1140ల డీడీ ద్వారా చెల్లిస్తే 57 ఆయిల్ ఫామ్ మొక్కలను అందిస్తామన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం, బోరు బావి , విద్యుత్ సౌకర్యం ఉండాలని సూచించారు. ఆయిల్ ఫామ్ తోటల్లో నాలుగు సంవత్సరాల పాటు అంతర పంటగా వేరుశనగ, కందులు , మినుములు, మొక్కజొన్న , నువ్వులు , పొద్దుతిరుగుడు పంటలు సాగు చేసుకోవచ్చని సూచించారు. దీంతో రైతులకు అదనపు ఆదాయం ఉంటుందని పేర్కొన్నారు.

వీఓఏల ముందస్తు అరెస్టు



వీపనగండ్ల : మండలంలోని ఈశ్వరయ్య, కొమ్ము రవి, ప్రసాద్, రామస్వామిలతో పాటు వీవోఏ లను హైదరాబాద్ వెళ్లకుండా ఎస్సై చంద్రారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శాంతయ్య అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీవోఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. దీంతో వీఓఏలను ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

ఈద్గా పనులు ప్రారంభించాలి

- ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ కుతుబ్



ఆత్మకూరు : అమర చింత మున్సిపాలిటీలో ఈద్గా పనులు వెంటనే ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డీ.కుతుబ్ డిమాండ్ చేశారు. సోమవారం ఈద్గా పరిసర ప్రాంతాలను సందర్శించి అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడతూ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి రంజాన్ పండుగ రోజు భూమిపూజ చేశారని పేర్కొన్నారు. అలాగే ఐదు లక్షలు కూడా మంజూరు చేసినప్పటికీ ఈద్గా పనులు ఇప్పటివరకు ప్రారంభం కాలేదని ఆరోపించారు. త్వరగా ఈద్గా పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ముస్లిం యూత్ నాయకులు ఫయాజ్ , ఖదీర్ , టిప్పు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



కొత్తకోట : కొత్తకోట మున్సిపాలిటీ 15వ వార్డుకు చెందిన లారీ డ్రైవర్ మొల్ల హమీద్ భార్య గుండెపోటుకు గురై అకస్మాత్తుగా మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్ పార్థీవ దేహానికి నివాళులర్పించి అంత్యక్రియల నిమిత్తం ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా రోష్ని ట్రస్టు తరఫున ట్రస్టు అధ్యక్షులు ఎండీ అలీం రెండువేలను పంపించగా కౌన్సిలర్ ఖాజా మైనో ద్దీన్ బాధితకుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్‌సభ్యులు వసీం ఖాన్, ఉద్యమకారుడు చాంద్ పాషా, పట్టణ ఉపాధ్యక్షులు ఎండీ బాబా, ఐటీఐ కార్యదర్శి ఎండీ మజీద్, మైనారిటీ పట్టణ ఉపాధ్యక్షులు మజీద్ ఖాన్, తాజీత్, లారీ ఓనర్ ఖాజా, మైనారిటీ ప్రచార కార్యదర్శి ఎండీ షకీల్,పెయింటర్ నసీర్ తదితరులు పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.

ఎగ్జామ్ పెట్టాలనే ఆలోచనను ఉపసంహరించుకోవాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ



నవ తెలంగాణ - వనపర్తి

ఆశా వర్కర్లకు ఎగ్జామ్ నిర్వహించాలనే ఆలోచనను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ అన్నారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వనపర్తి డీఎంహెచ్ఓ ఆఫీస్లో ఏవో సాయినాథ్ రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఇప్పటికే పని భారం విపరీతంగా పెరిగిందన్నారు. పనికి తగ్గట్టు వేతనాలు లేవని.. కరోనా సమయంలో ఆశా వర్కర్లు తమ ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా సేవలు చేశారని.. కరోనా రిస్క్ అలవెన్స్ పదహారు నెలలు పెండింగ్ ఉందని వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ఆశా వర్కర్లకు క్వాలిటీతో కూడిన యూనిఫార్మ్ అందజేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఆస్పత్రుల్లో ఆశాలకు రెస్ట్ రూమ్ కేటాయించాలన్నారు. పని భారం తగ్గించి అధికారుల వేధింపులను అరికట్టాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బుచ్చమ్మ, నాయకులు ఈశ్వరమ్మ. అన్నపూర్ణ. తిరుపతమ్మ అనిత. రాధ. నాగమణి. జరీనా. యాదమ్మ. తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు పనులు ప్రారంభం



ఆత్మకూరు : ఆత్మకూరు నుంచి వనపర్తి జిల్లా కేంద్రానికి వెళ్లే దారిలో నెల్విడి, మదనాపురం మధ్యలో ఊకచెట్టు వాగుపై వంతెన నిర్మాణ పనులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. దాదాపు 200 మీటర్లు గల ఈ వంతెన పై ప్రతిరోజు అనేకమంది ప్రజలు జిల్లా కేంద్రానికి మరియు రైల్వే ప్రయాణం మదనాపురం రైల్వే స్టేషన్‌కి వెళుతూ ఉంటారు. అయితే ఈ వంతెనకు గత జనవరి 25 ,2017 న 9.25 కోట్లతో అప్పటి పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆల వెంకటేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కానీ పనులు ప్రారంభం కొంతమేర చేసి కాంట్రాక్టర్ వదిలి వేశాడు. గత వర్షాకాలంలో ఇటి ప్రదేశంలో ఆత్మకూర్‌కు చెందిన ప్రైవేట్ లెక్చరర్, కొత్తకోట నుండి తిరిగి వస్తుండగా నెల్లికొండి గ్రామానికి చెందిన ముగ్గురు ఇలా ఐదుగురు మృత్యువాత పడ్డారు . ఇట్టి విషయాన్ని నవతెలంగాణ ప్రచురించింది. బ్రిడ్జీ ఆవశ్యకతను గురించి నెల్విడీ, లక్ష్మీపల్లి గ్రామస్తులు అభిప్రాయాలతో తెలియజేయడం జరిగింది. అయితే ఆదివారం ఇట్టి పనులను ప్రారంభించడంతో ఆయా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు . నిర్మాణ పనులు జులై చివరి నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే సూచించారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అల్వాల సాయిగౌడ్



పెబ్బేరు : హైదరాబాద్ గాంధీభవన్‌లో సోమవారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేన రెడ్డి పెబ్బేరు మున్సిపల్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అల్వల సాయి గౌడ్ ను ఎన్నుకొని నియమక పత్రం అందజేశారు. పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనే సాయి పని తీరు దృష్టిలో ఉంచుకుని పెబ్బేరు టౌన్ యూత్ అధ్యక్షుడిగా ఎన్నుకో వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాయిగౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి స్వయానా రాష్ట్ర అధ్యక్షుడు నియామక పత్రం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. యూత్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు కృషి చేసిన జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాండు సాగర్‌కు ,పెబ్బేరు మండల యూత్ అధ్యక్షుడు రాజ్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రమేష్, యూత్ నాయకులు రాము, పరమేష్, సురేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బావిలో మృతదేహం లభ్యం






వంగూరు : బావిలో మృతదేహం లభ్యమైన ఘటన సోమవారం వెలుగుచూసింది. మండలంలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన యువ కునిగా గుర్తించారు. ఈ నెల 23 వ తేదీన వంగూర్ మండల పోలీస్ స్టేషనులో తప్పిపోయినట్లుగా కేసు నమోదు చేసుకొని పోలీసులు కేసును ఛేదించగా అయినా తప్పి పోయిన అబ్బాయి కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మృత దేహం సోమవారం పోల్కంపల్లీ గ్రామంలోని గోనాన్ బావిలో లభించింది. దీంతో ఫిర్యాదు దారునికి ఇట్టి సమాచారం అందించగా వారు భావి వద్దకు వచ్చి ధరించిన పాయింట్ , బెల్ట్ ఆధారంగా మృతదేహం చౌదరిపల్లి గ్రామ యువకునిగా వారి తల్లిదండ్రులు గుర్తించారు. పంచనామా, పోస్టుమార్టం అనంతరం మృతదేహం కుటుంబ సభ్యులకు అంతిమ సంస్కారాలు నిమిత్తం అప్పగించడం జరిగింది అని ఎస్సై కురుమూర్తి తెలిపారు.

రెడ్డి సేవాసమితి నూతన కార్యవర్గం ఎన్నిక

ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని రెడ్డి సేవా సమితి కార్యాల యంలో రెడ్డి సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరాజరెడ్డి, రంగా రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సేవా సమితి మహిళ విభాగం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ విభాగం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా రాధ, ఉపాధ్యక్షులుగా ప్ర జీ త, విజయలక్ష్మి, సు జాత, ఊర్మిళ దేవి, ప్రధాన కార్యదర్శిగా శ్రీదేవీ, సహా య కార్యదర్శులుగా సుష్మా, దివ్య, వరలక్ష్మి, అరుణ , మంజుల , ఆర్గనైజింగ్ సెక్రెటరీగా శ్రీదేవి, కోశాధికారిగా పద్మ, వర్కింగ్ ప్రెసి డెంట్‌గా రాజేశ్వరి , సాంస్కృతిక కార్య దర్శిగా రాధిక, కార్యవర్గ సభ్యులుగా రజిత,లక్ష్మి దేవిలతో పాటు కార్యవర్గ సభ్యు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన రెడ్డి సేవా సమితి మహిళ విభాగం కార్యవరాన్ని బూరెడ్డి పల్లి సర్పంచ్ బండ్ల జ్యోతి శాలువాతో ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి నాయకులు మారుతి శ్రీని వాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బహద్దూర్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, పురు షోత్తం రెడ్డి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్ రెడ్డి, రాజశేఖర రెడ్డి, బండ్ల వేంకటేశ్వర రెడ్డి,%శాఖ% నరసింహ రెడ్డి, రాధాకృష్ణ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, తిర్మల్ రెడ్డి, సొంబుపాల్ రెడ్డి, మీనకేతన్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, పటేల్‌నవీన్‌రెడ్డి, రెడ్డిసేవా సమితి , నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పూర్తిచేయాలి



కందనూలు : పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి పూర్తయ్యే విధంగా కృషి చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ డీ.అరవింద్ చారి డిమాండ్ చేశారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును ఆగమేఘాల మీద నిధులు కేటాయించి ప్రాజెక్టు పనులు పూర్తి చేశారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పైన ఎందుకు ఈ వివక్షత చూయిస్తున్నారని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ ప్రశ్నించారు. త్వరలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయాలను ప్రారంభించడానికి వస్తున్న సందర్భంగా సీఎం కేసీఆర్ పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును పరిశీలించాలన్నారు.నిధులు, కాంట్రాక్టర్లకు సకాలంలో జరిగిన పనులకు నిధులు మంజూరు చేయకపోవడంతో పనులు నత్తనడకన నడుస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు సీఎం కేసీఆర్ పరిశీలించి నిధులు త్వరితగతిన విడుదల చేసి పనులు వేగవంతమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్ చారి. శేఖర్ చారి. శివ. నరేష్. ఆనంద్. బాలకృష్ణ. కృష్ణయ్య. భీష్మ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



ధరూర్ : కేటిదొడ్డి మండల పరిధిలో ప్రభుత్వం నుంచి ఎలాంటి అను మతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను పోలీసులు ఆదివారం రాత్రి పది గంటల ప్రాంతంలో పట్టుకున్నట్లు కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ తిమ్మప్ప తెలిపారు. మండలంలోని పాగుంటా గ్రామానికి చెందిన రంగన్న ఆదివారం తెల్లవారుజామున పాగుంటా వాగు నుంచి ఇసుకను తరలిస్తుండటంతో కేటిదొడ్డి పోలీసులు ఇసుక ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేసినట్లు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

తోటపల్లిలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తా..

• ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సింకిరెడ్డి

నవతెలంగాణ- కల్వకుర్తి

మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సింగిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. గ్రామంలో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యలు తెలుసుకుంటున్నానని, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు ఫౌండేషన్ కృషి చేస్తుందని అన్నారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురుని ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు యూసుఫ్ బాబా తదితరులు ఉన్నారు.



రోడ్డుపై బైఠాయించి జూపల్లి రాస్తారోకో

కందనూలు : ధాన్యం కొనుగోలులో అవకతవకలపై నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. రైతులకు న్యాయం చేయాలంటూ కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి రైతులతో ర్యాలీగా తరలి తరలి వెళ్తుండగా పోలీసులు అడ్డుకోవడంతో మార్కెట్ యార్డ్ వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. దీంతో పరిస్థితి ఉద్రృతంగా మారింది. రోడ్డుపై బైఠాయించడంతో వాహనాల రాకపోకలు స్తంభించి పోయాయి. రైతులకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు నచ్చజెప్పిన జూపల్లి వినకుండా మొండికేశారు. మండుటెండలో రోడ్డుపై అనుచరులతో కూర్చోవడంతో రాకపోకలు ఎక్కడికక్కడ స్తంభించి పోయాయి. పరిస్థితి ఉధృతంగా మారడంతో పోలీసులు కలగజేసుకొని జూపల్లిని తీసుకున్నారు.పోలీస్ స్టేషన్ కు తరలిస్తుండగా ఆయన అనుచరులు అడ్డు తగిలారు దీంతో పరిస్థితి గందరగోళంగా మారింది. పోలీసులు జూపల్లి అనుచరులకు వాగ్వివాదం చోటుచేసుకుంది. జూపల్లిని అరెస్టు చేసి అచ్చంపేట పోలీస్ స్టేషనుకు తరలించారు. జూపల్లి విడుదల చేయాలంటూ అనుచరులు మరోమారు బస్టాండ్ ముందు రోడ్డుపై బైఠాయించారు. తర్వాత పోలీసులు కలగజేసుకోవడంతో ఆందోళన విరమించారు.

దేవాలయల అభివృద్ధికి కృషి చేస్తాం..

వెల్దండ : దేవాలయాల అభివృద్ధికి అన్ని విధాల సహకరించి వాటి నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. వెల్దండ మండలం పరిధిలోని చెరుకూరు గ్రామంలోని కోట మైసమ్మ దేవాలయనికి మాజీ సర్పంచ్ రామచంద్రయ్య , మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ ,టీఆరెఎస్ నాయకులు రాజశేఖర్ లతో కలిసి చైర్మన్ రాఘవేందర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారాలు ఐక్యత ఫౌండేషన్ ద్వారా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన రాఘవేందర్ రెడ్డి కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీ దేవమ్మకు ఘన నివాళులు

పెద్దకొత్తపల్లి : మండలం పరిధిలోని ఆదిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఆదేర్ల బాల్ రెడ్డి నాయనమ్మ ఆదేర్ల చిన్న లక్ష్మి దేవమ్మ దశదిన కర్మ కార్యక్ర మంలో సోమవారం టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావుపాల్గొని లక్ష్మి దేవమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీశ్వర్ , నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు రాము యాదవ్ ,నాగర్ కర్నూల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొణిదెల రాము , కొల్లాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ యాదవ్ ,మైనారిటీ నాయకులు బాలపీరు ,ఫరిద్ ,పెద్దకొత్తపల్లి మండల కాంగ్రెస్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి ,దేదినేని పల్లి గ్రామ సర్పంచ్ కొండల్ రావు ,ముష్టిపల్లి సర్పంచ్ నాగమ్మ కురుమయ్య ,ఆదిరాల గ్రామ పార్టీ అధ్యక్షులు రామస్వామి , పెద్దకొత్తపల్లి మండల సేవాదళ్ అధ్యక్షులు శ్రీను, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రసూల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల మండల అధ్యక్షులుగా జే. శ్రీనివాసులు ఎన్నిక

తాడూరు : తాడుర్ మండల మత్స్య సహకార సంఘాల మండల అధ్యక్షుడు గా ఏకగ్రీవంగా ఎన్నికైన జెట్టమోని శ్రీనువాసులు గౌరవాధ్యక్షులుగా యారా రమేష్ తాడుర్ మండల కేంద్రంలో మత్స్య సహకార సంఘాల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు మండల కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం యారా రమేష్ మాట్లాడుతూ మత్స్య కారుల హక్కుల పై అనునిత్యం పోరాటం సమస్యలను పరిష్కరించుకో ఐక్యతతో ఉంటే ఏదైనా సాధ్యం అవుతుందన్నారు ఈ కార్యక్రమంలో తాడుర్ మండల ఉపాధ్ లక్ష్మయ్య,అశోక్ లను గ ప్రధాన కార్యదర్శి బొందయ్య లకు కార్యదర్శిగా వెంకటయ్య.కార్యవర్గ సభ్యులుగా మధు రాములు భాస్కర్ కృష్ణయ్య, ఆంజనేయులు లను బిజినపల్లి మండల అధ్యక్షుడు తుమ్మల అల్లోజీ నాగర్ కర్నూల్ మండల మత్స్య సహకార సంఘాల మండల అధ్యక్షుడు గూళ్ళ హరికృష్ణ కార్యదర్శి, సహదేవుడు, కోశాధికారి చాపల స్వామి,తాడుర్ మండల కేంద్రము వార్డ్ మెంబర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ దగ్ధం

కందనూలు : నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓ యువకుడు మోటార్ సైకిల్ ని తగలబెట్టాడు.పాత కక్షలు దృష్టిలో ఉంచుకొని మోటార్ సైకిల్ పై పెట్రోల్ పోసి దగ్ధం చేశాడు ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ కుమారుడు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ ముత్యాలు, లింగాల మండల కేంద్రానికి చెందిన మహేష్ ల మధ్య గత కొంతకాలంగా గొడవలు ఉన్నాయన్నారు. మహేష్ తన మోటార్ సైకిల్ పై నాగర్ కర్నూల్ కు వచ్చాడు పోలీస్ స్టేషన్ ఆవరణలో రోడ్డుపై ముత్యాలు, ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ మహేష్ లు గొడవపడ్డారు. ఈ గొడవలో హెడ్ కానిస్టేబుల్ ముత్యాలు తలకు గాయమైంది. ఈ విషయాన్ని ముత్యాలు తన కుమారుడు సాయికి సమాచారం ఇవ్వడంతో ఆవేశంతో వచ్చిన సాయి మోటార్ సైకిల్ పై పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు. మోటార్ సైకిల్ కు నిప్పంటుకొని అందరూ చూస్తుండగానే పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటనపై మోటార్ సైకిల్ ఓనర్ ముత్యాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

వంద పడకల ఆసుపత్రిని ఎమ్మెల్యే పరిశీలన

అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వ విప్, బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు సోమ వారం పరిశీలించారు. ఆసుపత్రి ప్రారం భోత్సవానికి కావలసిన ఏర్పాట్లను స్థానిక నాయకులు, వైద్యాధికారులతో కలిసి పరిశీలించి వారికి సూచనలు, సలహాలు చేశారు.



ఇంటి టాక్స్ చెల్లించాలని వినియోగదారులకు" ఫేక్ కాల్స్"..

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లాలో గుర్తుతెలియని దుండగులు కొత్తరకం మోసానికి తెర లేపారు మున్సిపాలిటీ పరిధిలోని గృహ వినియోగదారులకు ఫోన్ చేసి టాక్స్ చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ పేరుతో డబ్బులు దండుకుంటున్నారు ఇంటి టాక్స్ పెండింగ్ ఉంది తొందరగా చెల్లించాలని లేదంటే ఇల్లు జప్తు చేస్తామంటూ బెదిరించి ఓ నెంబర్ ఇచ్చి ఫోన్ పే గూగుల్ పే ద్వారా డబ్బులు వేయించుకుంటున్నారు కొందరికి అనుమానం వచ్చి మున్సిపల్ కమిషనర్ జయంతి కుమార్ ను ఆశ్రయించగా ఈ నెంబర్ తమ కార్యాలయం సిబ్బందిది కానీ తమకు గానీ ఎలాంటి సంబంధం లేదని చెప్పుకొచ్చారు ఇలాంటి ఫేక్ నెంబర్ల కాల్సుకు స్పందించి వినియోగదారులు మోసపోవద్దని నేరుగా మున్సిపల్ ఆఫీస్ లోనే డబ్బులు చెల్లించి రసీదు పొందగలరని వారు తెలిపారు.

నాటిన మొక్కలను బతికించుకుందాం..

వెల్దండ : తెలంగాణ హరిత హారం లో భాగంగా నాటిన ప్రతి మొక్కను వేసవిలో బ్రతికించు కుందామని వెల్దండ ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఎల్లన మండల పరిధిలోని బైరాపూర్ గ్రామంలో హరితహారం మొక్కల ను పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కలకు పాదులు చేస్తున్న కూలీలతో ఎంపీడీవో మాట్లాడారు. ఉన్న మొక్కకు నీరునందించి వేసవిలో కాపాడుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. మొక్కలు లేని చోట గుంతలు తీసి మొక్క నాటేందుకు సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణ సిబ్బంది , కూలీలు ఉన్నారు.



నూతన కార్యాలయాల సముదాయంలో తుదిమెరుగులు పూర్తి చేయాలి

• కలెక్టర్ పి. ఉదయ్ కుమార్

నవతెలంగాణ- కందనూలు

జూన్ 6న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారం భోత్సవం చేయనున్న నాగర్ కర్నూల్ జిల్లా నూతన సమీకృత కార్యాలయాల సముదాయములో తుదిమెరుగులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక శాసన సభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి తో కలిసి నూతన సమీకృత కార్యాలయ సముదాయాన్ని పరిశీలించారు. కలెక్టర్ ఛాంబర్, స్టేట్ ఛాంబర్ లో ఉన్న చిన్న చిన్న పనులు పూర్తి చేసి తుది మెరుగులు దిద్దేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్.టి లైన్ కనెక్షన్ వెంటనే ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులను సూచించారు. ప్రారంభోత్సవ వేడుకలకు పూలు, మొక్కలతో అలంకరణ బాధ్యతలను కాంట్రాక్టర్ కు అప్పగించారు. ఎక్కడ అలంకరణ లోటు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీ మను చౌదరి, అదనపు కలెక్టర్ రెవెన్యూ మోతీలాల్, రోడ్లు భవనాలు శాఖ ఈ. ఈ. భాస్కర్, డి. ఈ లు, ఎస్.ఇ. నర్సింగం కాంట్రాక్టర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



ప్రజారాజక పాలన కేసీఆర్ కే సాధ్యం : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- వెల్దండ

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ ప్రజారాజక పాలన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కే సాధ్యంమౌతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. సోమవారం వెల్దండ మండల పరిధిలోని అజిలపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. ప్రతిపక్షాలు అనవసరంగా ప్రభుత్వపై అర్థంలేని విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. రైతుబంధు , రైతు బీమా , కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ , వృద్ధాప్య, వికలాంగుల,వితంతు పింఛన్లను అందజేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనేక ప్రాజెక్టును చేపట్టి రైతులకు సాగునీరు అందజేస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికలలో మూడవసారి రాష్ట్ర ముఖ్యమంత్రి గా కేసీఆర్ బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ లక్ష్మమ్మ వెంకటేష్, ఎంపిటిసి లక్ష్మమ్మ మల్లేష్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, నాయకులు కరుణాకర్ రెడ్డి ,రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



షుగర్, బీపీ పరీక్షలు విజయవంతం

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం నందు సోమవారం మార్నింగ్ వాక్ లో వాకర్స్ లకు నిర్వహించిన ఉచిత షుగర్, బీపీ పరీక్ష శిబిరం విజయవంతమైంది. పదర డాక్టర్ గౌతమ్, కావేరి ఆసుపత్రి డాక్టర్ లింగాచారిలు పరీక్షలు నిర్వహించారు. దాదాపు 150 మంది వాకర్స్ లకు పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు అందించారు. వాకింగ్ చేయడానికి ముందు, చేసిన తర్వాత షుగర్, బీపీ పరీక్షలను రెండు దఫలుగా నిర్వహించి పరీక్షించారు. వాకింగ్ చేయడం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని, డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన అవసరం లేదని సూచించారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు చందునాయక్, జిహెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉప తహసీల్దార్ రమేష్ నాయక్, టిఆర్టియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఏఈ ఆంజనేయులు, నర్సోజి, రూప్ల నాయక్. చరణ్ గౌడ్, అర్జున్ గౌడ్, పుల్లయ్య, నిరంజన్, బసవయ్య, బిచ్చనాయక్, శేఖర్, లింగం, సేవ్య, కిషన్, శ్రీకాంత్, లక్ష్మణ్, వెంకటేష్, మున్నా, గోపాల్ చందు పాల్గొన్నారు.



బూసి రామచంద్రారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి: సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

బూసి రామచంద్రారెడ్డి చనిపోయి నేటికీ 14 సంవత్సరాలు అవుతున్న ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ . దేశ్యా నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం గ్రామంలో దివంగత రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు, కుమారులు రాంభూపాల్ రెడ్డి, మణిపాల్ రెడ్డి నిర్వహించిన 14 వ వర్ధంతి సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్యా నాయకు స్తూపం వద్ద చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనం తరం ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ రామ చంద్రారెడ్డి బతుకి ఉన్నంతకాలం పేదల కోసమే తన జీవితాన్ని ,సర్వస్వాని ధారబోయడం జరిగిందని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఏ రాజకీయ పార్టీ గెలవాలన్న రామచంద్ర రెడ్డి సిపిఎం పార్టీకి పట్టుకొమ్మలైన అయినోలు బొమ్మనపల్లి సింగారం చందాపూర్ రాయిచేడు గ్రామాలకు సంబంధించిన ప్రజలందరూ రామచంద్రారెడ్డి ప్రతిపాదించిన వారిననే గెలిపించేవారు. అటువంటి నిస్వార్థమైన పట్టుదల గల వ్యక్తిత్వం రామచంద్రారెడ్డి సొంతమని వారు అన్నారు. ఈ ప్రాంతంలోని ఎస్సీ, ఎస్టీ, వెనకబడిన తరగతి వర్గాల ప్రజలకు రామచంద్రారెడ్డి ఇప్పించిన భూములే నేటికీ సాగుచేస్తూ జీవనాధారం పొందుతున్నారని గుర్తుకు చేశారు. ఈ ప్రాంతంలో పేదలకు ఎక్కడ అన్యాయం జరిగినా అక్కడ ముందుండి వారి సమస్యలను పోరాటాల ద్వారా పరిష్కరించేవారు అని తెలిపారు. కేంద్రంలో ప్రస్తుత మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ, పేద ప్రజల, కార్మిక కర్షకుల అభ్యున్నతికి అడ్డుపడుతూ వారి జీవన విధానంపై పన్నుల రూపంలో విరుచుకుపడుతూ నడ్డిని విరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలోసీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్ మల్లేష్, పార్టీ సీనియర్ నాయకులు లింగారెడ్డి, రామ్ రెడ్డి, సింగారం పార్టీ గ్రామ నాయకులు చిన్న అంజయ్య, సాటు బుచ్చయ్య, కే బక్కయ్య, అయినోలు గ్రామస్తులు రామ్ రెడ్డి, కొట్టే శ్రీను, పార్టీ సానుభూతిపరులు, నాయకులు, అభి మానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం పెంచిన కొత్త జీతాల అమల కోసం ఆసుపత్రి కార్మికుల ఆందోళన బాట

నవతెలంగాణ- కందనూలు

ప్రభుత్వం పెంచిన కొత్త జీతాల అమల కోసం ఆసుపత్రి కార్మికుల ఆందోళన బాట పట్టిన కార్మికుల ఆకలి కేక పట్టదా తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కార్యదర్శి .పి.సురేష్ అన్నారు. న్యూ టెండర్ లో భాగంగా జీవో నెంబర్ 60 ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు ప్రభుత్వం పెంచిన కొత్త వేతనాల అమలుకై నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో సోమవారం నిరవధిక ఆందోళన చేపట్టారు. ఈ నిరవధిక ఆందోళనకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర నేత వార్ల వెంకటయ్య సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:- టెండర్ ఎంపిక విధానంలో సాంకేతిక లోపాలు జరిగాయి అంటూ ఆరోపిస్తూ కొందరు గుత్తెదారులు కోర్టులో కేసులు వేశారనే కుంటి సాకులతో జిల్లా అధికార యంత్రాంగం కార్మికులకు కొత్త వేతనాలు అమలు చేయకుండా చేతులు ఎత్తివేసిందని మండిపడ్డారు. ఈ కేసులు దాదాపు తొమ్మిది నెలలుగా కోర్టులో నత్తనడకన నడుస్తున్నాయని ఎప్పుడు తెగుతాయో కూడా తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. న్యూ టెండర్ పాలసీ ప్రకారం గుత్తేదారులు కోర్టు మెట్లు ఎక్కిన కార్మికులకు పెంచిన కొత్త వేతనాలు అమలు చేసే వెసులుబాటు ఉందని గుర్తు చేశారు. వైద్యశాఖ అధికారులు అప్పుడు ఇప్పుడు అంటూ దాటవేస్తున్నారు తప్ప పరిష్కారం చూపట్టంలేదని చాలీచాలని వేతనాలతో అర్ధాకలితో కార్మికులు అలమటిస్తున్నారని అన్నారు. 2017 టెండర్ ప్రకారం అప్పటి ఆసుపత్రి సామర్థ్యాన్ని అనుగుణంగా తీసుకున్న కార్మికుల సంఖ్యనే నేటికీ ఉందన్నారు. ఆసుపత్రి సాంకేతిక పరికరాలతో నూతన భవనాలు విస్తృతమైన అదనపు పడకలు నిర్మాణం జరిగాయని కానీ దానికి అనుగుణంగా ఏ ఒక్క కార్మిక సంఖ్యను కూడా పెంచలేదని దీనితో కార్మికులపై మోయలేని తీరికలేని పనిభారం పడ్డాదని అన్నారు. కార్మికులు పని భారంతో అనా రోగ్యాల బారిన పడుతున్న ఆస్పత్రి రోగులకు వెలకట్టలేని సేవలు అందిస్తున్నారని అన్నారు. కార్మికులు విధలేని పరిస్థితుల్లోనే తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందని మానవత దృక్పథంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని కార్మికులకు న్యాయంప్రత్యేక చొరవ తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి శివశంకర్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు పి.కృష్ణాజి ఆస్పత్రి కార్మికులు అజ్మీర, మన్నెమ్మ, గౌరమ్మ, రేణుక, అలివేలమ్మ, జ్యోతి, మహేశ్వరి,వెంకటమ్మ, బురాన్ బి,బాలకృష్ణ ,గిరి,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



అక్రమ అరెస్టులు చేయటం సరైన పద్ధతి కాదు

నవ తెలంగాణ- వంగూరు

హైదరాబాదులో ఇంద్ర పార్క్ దగ్గర జరిగే వివో ఎలా మహాధర్నాకు వంగూరు మండల వివో లు వెళుతుండగా అక్రమ అరెస్టులు చేయటం సరైన పద్ధతి కాదని సీఐటీయూ నాయకులు బండపల్లి బాలస్వామి అన్నారు. వీఓఏల ఉద్యోగుల సంఘం సీఐటీయూ అనుబంధంతో వారు మాట్లాడారు. వివో వీల సమస్యల పట్ల ప్రభుత్వం పరిష్కరించ కుండా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వకుండా ఏప్రిల్ 17 నుండి ఇప్పటివరకు నిరవధిక సమ్మెలు చేసుకుంటూ దిశలవారీగా పోరాటాల చేస్తుంటే ప్రభుత్వం వివోలను అర్ధరాత్రి పోలీసులను ఇండ్ల మీదికి పంపిస్తూ వీవోఏలు హైదరాబాద్ ప్రయాణంలో పోతుంటే అడ్డం తగిలి పట్టుకొని వచ్చి అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. వీవోఏలా సమస్యలను పరిష్కరించకుంటే జూన్లో జరగబోయే వజ్రోత్స వాలను కూడా జరగకుండా అడ్డుకుంటా మని హెచ్చరించారు. వీవోఏ లా సంఘం అధ్యక్షుడు మీసాల జంగయ్య ప్రధాన కార్యదర్శి బండపల్లి రామస్వామి విష్ణు శిరీష లక్ష్మి సువర్ణ లు ఉన్నారు.



పెద్దకొత్తపల్లి : పోలీసుల చేతముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని వీవో ఏల ఏఐటియుసి ఐకెపి వివో వేల కన్వీనర్ బిజ్జా శ్రీనివాసులు వీవోఏలు తమసమస్యలు పరిష్కరించాలంటూ 29న రోజున చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని మహాధర్న ఇంద్ర పార్క్ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా పెద్ద కొత్తపల్లి పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. మండల అరెస్టు అయినవారిలో ఐకెపి మండల అధ్యక్షుడు గండు వెంకటయ్య, పెద్దకార్పాముల వివోఏ ఏ ఐటియుసి, ఐకెపి వివో ఎలా జిల్లా కన్వీనర్ బిజ్జ శ్రీనివాసులు, ,వివోఏ మద్యల రమేష్ , వివోఏ బ్యాగరి శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలివ్వాలి

నవతెలంగాణ కందనూలు

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలివ్వాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు రామకృష్ణ డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కోటేశ్వర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల వెంకటేశ్వర్లు రామకృష్ణ మాట్లాడుతూ దాదాపు తొమ్మిది మాసాల క్రితం తెలంగాణ రాష్ట్రంలో అని రంగాల కార్మికులకు పిఆర్సి వర్తింపజేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామ పంచాయతీ కార్మికులకు మాత్రం పిఆర్సి అమలు చేయకపోవడం కార్మికుల యొక్క కష్టాన్ని కాలరాయడమేనని వారు అన్నారు. అందులో భాగంగా కేవలం 1000 రూపాయల వేతనం పెంచి చేతులు దులుపుకోవడం కాదని 30% పిఆర్సి అమలు చేసి కనీస వేతన 26,000 చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. మరొకవైపు మల్టీ పర్పస్ విధానాన్ని తీసుకొచ్చి కార్మికులు ఏ పని చేయాలో తెలియక గందరగోళంలో ఉన్నారని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు 30శాతం పీఆర్సి అమలు చేసి కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, రాము, కాసిం, వెంకట్ రెడ్డి , తిరుపతయ్య, ఈ సుబ్ బాలస్వామి కృష్ణయ్య ,వెంకటయ్య ,అలివేలమ్మ ,దేవేంద్రమ్మ ,వెంకటమ్మ ,రామేశ్వరము పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ- కల్వకుర్తి

మున్సిపాలిటీలలో చాలీ చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి ఉద్యోగ భద్రత కల్పించే బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. మున్సిపల్ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు శ్రీను, చంద్రయ్య, శేఖర్, రాములు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



పెట్రేగిపోతున్న వీధి కుక్కలు

• చోద్యం చూస్తున్న అధికారులు

కొల్లాపూర్ : నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండలం, నార్లాపూర్ గ్రామంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఒకే రోజు ముగ్గురు పసి పిల్లలు, వృద్ధులపై దాడి చేసి గాయపరిచాయి. రోజురోజుకు గ్రామాలల్లో వీధి కుక్కలు దాడులు పెరిగిపోతున్న చోద్యం చూస్తున్న అధికారులు. గాయపడిన వారు పిల్లలు అంకిత, లక్కీ, మరియు వృద్ధుడు మురకొండ బిచ్చన్న కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన బిఎస్పీ మండల అధ్యక్షులు పోతుగంటి బాలకృష్ణుడు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పలుచోట్ల వీధి కుక్కల దాడికి పసిపిల్లల ప్రాణాలు కోల్పోయిన దుస్థితి నెలకొంది, అయినా కూడా ప్రభుత్వం వీధి కుక్కలనివారణ చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు. గ్రామాలలో పసిపిల్లలు ప్రజలు కుక్కల బెడదకు భయపడి వచ్చే ప్రారంభమయ్యే నెలలో స్కూళ్లకు వెళ్లలేని దుస్థితి నెలకొంది. కాబట్టి ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి వీధి కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.



ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ

కందనూలు :సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 15 దరఖాస్తులు వచ్చాయి. ప్రజల నుంచి దరఖాస్తులను కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు స్వీకరించారు వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపినట్లు ఆయన తెలిపారు.



మంత్రి తలసానిని కలిసిన గోలి శ్రీనివాస్ రెడ్డి

వెల్దండ : రాష్ట పశు సంవర్ధక శాఖ,సినిమాటో గ్రఫి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సోమవారం బిఆర్ఎస్ రాష్ట నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి కోరినట్లు గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ వైస్ ఎంపిపి అనంత రెడ్డి, ఎ ఎం సి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుభాష్, నాయకులు తిరుపతయ్య పాల్గొన్నారు.



రౌడీలం కాదు..

సమస్యలు ను పరిష్కరించే ప్రజాప్రతినిధులం...

వెల్దండ : ఉమ్మడి వెల్దండ మండలంలోని గోకారం , ఎర్రవెల్లి , చంద్రాయన్ పల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న రిజర్వాయర్ పనులను పరిశీలించి, ప్రభుత్వం ద్వార నష్ట పరిహారం అందని రైతులకు నష్టపరిహారం ఇప్పించడానికి పర్యటన చేసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి,అని అనుచరులను రౌడీలంటూ సంబోధించడం తగదని సమస్యల పరిష్కరించేందుకు వెళ్లాను తప్ప ఎవరిపై రౌడీ ఇజం చేయలేదని టిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు చెర్క రాజశేఖర్ అన్నారు. సోమవారం వెళ్లడం మండల కేంద్రంలో మండల సర్పంచులు రామచంద్రారెడ్డి , పత్యా నాయక్ , శంకర్ నాయక్ తదితర నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని అనవసరంగా విమర్శిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన అన్నారు. భూముల పరిశీలనలో భాగంగా వెళు న్న నాయకులను ఆయా గ్రామాలకు చెందిన ఇద్దరు ,ముగ్గురు వ్యక్తులు కావాలని అక్కడ రాద్ధాంతం చేశారని ఆయన అన్నారు. పార్టీల కతీతంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. అన్ని విషయాలు తెలుసుకొని కాంగ్రెస్ నాయకులు మాట్లాడాలని హితవు పలికారు. రాజకీయాలు పక్కన ఒట్టి రైతులకు న్యాయం చేయనియాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు సాజ్యా నాయక్, లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.

నిఖిత రీ పోస్టుమార్టం రిపోర్ట్ బయటపెట్టాలి

ఉప్పునుంతల: నాగిళ్ళ నిఖిత రీ పోస్టుమార్టం రిపోర్ట్ బయటపెట్టాలని, నిఖిత కుటుంబాన్ని ఆదుకోవాలని, లేని యెడల రేపటి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు పర్యటన అడ్డుకుంటామని ఏడెల్లి అంజి మాదిగ అన్నారు. ఒక దళిత బాలిక చనిపోతే 3 నెలలు గడుస్తున్నా ఆమెది హత్యనా లేక ఆత్మ హత్యనా తెలుపలేక పోతున్నారు. అధికారులు స్థానిక ఎమ్మెల్యే గువ్వల బలరాజ్ నిఖిత కుటుంబాన్ని ఆదుకుంటా మని ప్రగల్భాలు పలికారు. కదా మరి ఎందుకు 3 నెలలు గడుస్తున్నా ఎందుకు నిఖిత కుటుంబానికి న్యాయం చేయలేక పోయారన్నారు. తక్షణమే నిఖితది ఆత్మహత్య కు ప్రేరేపించిన గీత రాణి టీచర్‌ని విధుల నుండి తొలగించాలన్నారు.కార్యక్ర మంలో ఉప్పారి గోపాల్,భాస్కర్ అరుణ్, తిలక్ శివకుమార్, పాల్గొన్నారు.

పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతంచేద్దాం

పెద్దకొత్తపల్లి : కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర ఈనెల 30,31వ తేదీన కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్ద కొత్తపల్లి మండలం కి చేరుకుంటుందని ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని టిపిసిసి సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామంలోని చింతలపల్లి జగదీశ్వరరావు గెస్ట్ హౌస్ లో కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీశ్వర్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు రాము యాదవ్, తాలూకా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ కుమార్ యాదవ్, పెద్దకొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి తాలూకా మైనార్టీ సెల్ అధ్యక్షులు బాలపీరు, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రసూల్ పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

పెద్దకొత్తపల్లి : మంగళవారం పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని పోలామల్లారెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాని విజయవంతం చేయాలని మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు గణేష్ రావు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గణేష్ రావు ,జడ్పిటిసి ఎన్నికల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య, పెద్ద కార్పాముల సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎంపిటిసి ప్రతాపరెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు, సోమిశెట్టి రాజశేఖర్, తగిలి బాలస్వామి, బీరం శ్రీనివాస్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, ప్రేమ్ రాజారావు,సత్యనారాయణ, సింగిల్ విండో డైరెక్టర్ పిల్లి యాదగిరి, పిల్లి విగ్నేయ, బొల్లెచంద్రశేఖర్ ,శ్రీరాములు, కురుమయ్య ,స్వామి, ఎల్ల స్వామి, కృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల ముందస్తు అరెస్టులు


ధరూర్‌లో..



నర్వలో..

ధరూర్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వీఓఏలు హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద సభ ఏర్పాటు చేశారు. సోమవారం ఈ సభకు జిల్లాలోని వీవోఏలు వెళుతున్న క్రమంలో ముందస్తు అరెస్టులంటూ పోలీసులు వీవోఏలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీఓఏలు మాట్లాడుతూ తెలంగాణ ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గత 44 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో కనీస వేతనాలు రూ. 26 వేలు, ఉద్యోగ భద్రత , సెర్ప్ ఉద్యోగులుగా గుర్తింపు, ప్రమాద బీమా , ఆరోగ్య బీమా, గుర్తింపు కార్డులు , లైవ్ మీటింగ్ రద్దు చేయాలని డ్వాక్రా సంఘాలకు పావుల వడ్డీతో పాటు వడ్డీలేని రుణాలు ఇవ్వాలని అభయ హస్తం పెన్షన్ డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తూ చాలీచాలని వేతనాలు ఇస్తూ కార్మిక వర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలో శ్రమ దోపిడీకి గురి చేస్తుందని అన్నారు. సమస్యలు పరిష్కారం కావాలని కోరుతున్న కార్మికులపై పోలీసు యంత్రాంగం ఉపయోగించి ఉక్కు పాదం మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కారం కొరకు ముఖ్యమంత్రి చొరవ చూపాలని లేనిచో భవిష్యత్‌లో వీవోఏలా ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధరూర్ మండల అధ్యక్షుడు శీను మోహన్ నారాయణ భీమేష్ రాములు తిమ్మప్ప శివన్న పాల్గొన్నారు.

నర్వ : వీఓఏల డిమాండ్ ల సాధనలో భాగంగా హైదరబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాకు తరలి వెళ్తారనే సమాచారంతో వీఓఏలను నర్వ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా వీఓఏలు మాట్లాడుతూ డిమాండ్ల సాధన కోసం తరలి వెలుతున్న వారిని ప్రభుత్వం అరెస్ట్ చేయించి ఠాణాలో ఉంచడం సరికాదని ఆవేదన వ్యక్తంచేశారు. అరెస్టైన వారిలో అధ్యక్షులు సీపూరం గోపాల్, ఉపాధ్యక్షులు జాలిం కుర్మన్న, కార్యదర్శి యాంకీ వెంకటేష్,కోశాధికారి వెంకటేశ్వరమ్మ, పాతర్ చెడ్,సురేష్, ఆంజనేయులు,వెంకటేష్, మైను, అయ్యన్న తదితరులు ఉన్నారు.

దాహం తీర్చిన దాతకు సన్మానం



మరికల్ : మండల కేంద్రంలో నెలరోజుల నుంచి యువక మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రానికి మహాలక్ష్మి ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ప్రవీణ్ కుమార్ రెడ్డి సేవాభావంతో ఉచితంగా వాటర్ సప్లై చేసినందుకు ఆయన్ని సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, మరికల్ పట్టణంలో ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద ప్రజలకు సంబంధించిన గ్రంథాలయ ఆవరణలో రోజు మా మహాలక్ష్మి ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ నుంచి ప్రజలకు దాహం తీర్చేందుకు మే నెల మాసం ఉచితంగా నీటి సరఫరా చేశారు. దీంతో మరికల్ యువక మండలి సమక్షంలో దాహం తీర్చిన దాతను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువక మండలి అధ్యక్షులు రవికిరణ్, కుసూరు రవి కుమార్, కే. రఘు, కుమ్మరి రాజు, రాజేష్, యువక మండలి కార్యవర్గ సభ్యులు సన్మానించారు.

సేవలను విస్తృతం చేయాలి



నారాయణపేట టౌన్ : లోక్ అదాలత్ సేవలను విస్తృతం చేయాలనీ సీనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి జీ. శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని న్యాయ సేవాధికార సంస్థ సమావేశ మందిరంలో మాట్లాడుతూ సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి, కార్యదర్శి డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నారాయణపేట జిల్లా న్యాయస్థానాలలో లోక్ అదాలత్ సేవలను విస్తృతం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. రాజీమార్గం ద్వారానే కేసులను అధిక సంఖ్యలో పరిష్కారం చేయాలని జిల్లా పోలీస్ అధికారులకు విన్నవించారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో జాతీయ లోక్ అదాలత్‌ల సూచికబోర్డులను పెట్టాలని ప్రజలకు రాజీమార్గం ద్వారా క్రిమినల్ కేసులు పరిష్కారమయ్యే విధంగా కేసులను పరిష్కరించాలని కోరారు. అధిక సంఖ్యలో పెండింగ్‌లో ఉన్న పాత కేసులను, డ్రంకెన్ డ్రైవ్, ట్రాఫిక్ చలాన్స్ కేసులను పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ జకీయ సుల్తానా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్, డీఎస్పీ సత్యనారాయణ, తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్ఏఎన్‌పై అవగాహన

ధన్వాడ : ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ -II(మాదాపూర్) యజమానులు సోమవారం ధన్వాడ ముదిరాజ్ భవన్‌లో నరసింహ నాయుడు, నరసింహులు సహకారంతో "నిధి ఆప్కే నికట్-2.0" (ఎన్ఏఎన్) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్ - (మాదాపూర్) నోడల్ ఆఫీసర్ మఠం రాజశేఖర్ వివిధ అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమం ప్రతినెలా 27న నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 27న సెలవు దిన మైనట్లయితే తదుపరి పనిదినం రోజున నిర్వహిస్తున్నట్లు మఠం రాజశేఖర్ పేర్కొన్నారు. ప్రగతి షీలా బీడీ వర్కర్స్ యూనియన్ , ఐఎఫ్‌టీయూ జిల్లా కన్వీనర్ పీ.రామాంజనేయులు, బిజ్జారం బాలయ్య, పెంటన్నలు పాల్గొని పీఎఫ్‌కు సంభందించిన సమస్యలని సత్వరం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, మునస్వామి, నందకిషోర్ , చందాదారులు, పెన్షనర్లు , యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.



టాస్క్ ఫోర్స్ దాడుల్లో నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

మరికల్ : మరికల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మరికల్ ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, టాస్కోర్స్ పోలీసులు పక్కా సమాచారంతో, మరికల్ మండలంలోని బుడ్డగాని తాండ గ్రామంలో దాడులు నిర్వహించి లింబ్యా నాయక్ ఇంట్లో 50 కిలోలు, మెగ్య నాయక్ ఇంట్లో 20 కిలోల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి వ్యవసాయ అధికారి ఏవో శివకుమార్ పంచనామా అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు.మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుడ్డగాని తండా గ్రామంలో టాస్కోర్స్ పోలీసులు, ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి, దాడులు నిర్వహించి లక్ష్మమ్మ, ఇంట్లో ఐదు లీటర్ల సరాయి, మూడు బకెట్ల బెల్లం , పట్టుకొని ఎక్సైజ్ పోలీసులకు అప్పగించడం జరిగిందని ఎస్ఐ హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు.



వైభవంగా దశాబ్దీ వేడుకలు నిర్వహించాలి

• ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి

ధరూరు/నారాయణపేటటౌన్ : జూన్ 2 నుంచి జూన్ 22 వరకు నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్దీ వేడుకలను పండుగలా వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై కలెక్టర్‌లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. దరూర్, నారాయణపేట, జిల్లాల కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వేర్వేరుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ రైతు దినోత్సవం, ఊరురా చెరువుల పండుగ నిర్వహణ పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. రైతు దినోత్సవం నాడు జిల్లాలో ఉన్న రైతు వేదికలో వేడుకలు జరగాలని, ప్రతి గ్రామం నుంచి రైతులను డప్పులతో ఘనంగా పండుగ వాతావరణంలో రైతు వేదికలకు తీసుకొని రావాలన్నారు. ప్రభుత్వం ప్రతి రైతుకు కల్పించిన సౌకర్యాలు, అందించిన సహాయంపై వివరించాలన్నారు. జూన్ 8న ఊరురా చెరువుల పండుగ సందర్భంగా గ్రామాల్లో ఉన్న పెద్ద చెరువు వద్ద బతుకమ్మ, బోనాలతో సాంస్కృతిక కార్యక్రమాలు, కట్ట మైసమ్మ పూజ, భోజనాలు పకడ్బందీగా నిర్వహిం చాలన్నారు. రైతు దినోత్సవం, ఊరురా చెరువుల పండుగ నిర్వహణకు జిల్లాలో అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసు కోవాలని, క్షేత్ర స్థాయిలో ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లు రావ ద్దని సీఎస్ అన్నారు. విద్యుత్ రంగంలో గత పరిస్థితి, నేడు సాధించిన ప్రగతి తెలియజేస్తూ నాడు- నేడు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, పోలీస్ ఆధ్వర్యంలో సురక్షా దివస్, తెలంగాణ రన్ నిర్వహించాలని అన్నారు. పారిశ్రామిక ప్రగతి, సాగునీటి రంగంలో సాధించిన విజయాలు తెలియజేయాలని అన్నారు. జూన్ 9న సంక్షేమ సంబురాలు సందర్భంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రెండవ విడత గొర్రెల పంపిణీ, అవకాశం ఉన్న చోట ఇంటి పట్టాల పంపిణీ, బీసీ కులవృత్తుల ఆర్థిక సహాయం ప్రారంభించాలని అన్నారు. బీసి కుల వృత్తుల ఆర్థిక సహాయంపై క్యాబినెట్ సబ్ కమిటీ నివేదిక ప్రకారం మార్గదర్శకాలు అందిస్తామని, దాని ప్రకారం లబ్దిదారులను ఎంపిక చేసి జూన్ 9న ప్రారంభించాలని అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన నూతన జిల్లాలు, మండలాలు, గ్రామాల వివరాలు తెలియజేయాలని, మహిళా సంక్షేమ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో సాధించిన ప్రగతి, క్రొత్త ఆసుపత్రుల ఏర్పాటు, అందిస్తున్న అదనపు సేవలను వివరించాలని, వైద్య, ఆరోగ్య శాఖ దినోత్సవం నాడు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ ప్రారంభి ంచాలని అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి సాధించిన విజయాలు ఘనంగా చాటాలని సీఎస్ అన్నారు. పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాల సందర్భంగా పారిశుద్ధ్య కార్మికు లకు సన్మానం చేయాలని, సఫాయి అన్న సలాం అన్న అనే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. మిషన్ భగీరథ కింద ఇంటింటికీ తాగునీటి సరఫరా, గిరిజనోత్సవం, పెరిగిన పచ్చదనం, విద్యాశాఖలో సాధించిన ప్రగతి పక్కాగా తెలియ జేయాలని, ఆధ్యాత్మిక రంగంలో సాధించిన ప్రగతి , అమ రుల సంస్మరణ కార్యక్రమాలు పకడ్బందీగా జరగాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్లు వ ల్లూరు క్రాంతి మాట్లాడుతూ, జూన్ 2న ఉదయం అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి కలెక్టరేట్ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్లో వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో అన్ని శాఖల ద్వారా సాధించిన ప్రగతి వివరించేలా పకడ్బందీగా దశాబ్దీ వేడుకలను నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్లు అపూర్వ్ చౌహన్, మయాంక్ మిత్తల్, ఆర్డీ ఓ రాములు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను విజయవంతం చేయాలి : కలెక్టర్

ధరూర్ : జూన్ 2 నుంచి 22 వరకు జరిగే తెలంగాణ దశాబ్దీ ఉత్సవాలను ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాల్‌లో తెలంగాణ దశాబ్దీ ఉత్సవాలపై ఎస్పీ సృజన, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, డాక్టర్ అబ్రహంలతో కలిసి ఉత్సవాల నిర్వహణపై మాట్లాడారు. గత తొమ్మిది సంవత్సరాలలో సాధించిన ప్రగతి పై అన్ని శాఖలు స్పీచ్ తయారు చేసుకుని ఆయా తేదీల్లో వారి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలలో మాట్లాడాలన్నారు. ప్రతి శాఖ వారీగా ప్రోగ్రాం యాక్టివేట్ చేసుకుని మెటీరియల్ సిద్ధం చేసుకోవాలన్నారు. పింఛన్ల పంపిణీ, కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, గొర్రెల పంపిణీ ప్లాట్ ల పంపిణీ తదితర సంక్షేమ పథకాల పంపిణీ ఆయా శాఖల వారీగా సిద్ధం చేసుకోవాలన్నారు. 2న అమర వీరులకు నివాళులర్పించిన అనంతరం తొమ్మిది గంటలకు కలెక్టర్ కార్యాలయంలో పతాకావిష్కరణ , పెరేడ్ గ్రౌండ్ లో ముఖ్య అతిథులుగా పాల్గొనే మంత్రి ద్వారా జండా విష్కరణ తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.. 3న రైతు దినోత్సవం సందర్భంగా రైతు వేదికల వద్ద వేయిమంది రైతులతో రైతు సంక్షేమంపై వివరిం చాలన్నారు. రైతు వేదికలను ముస్తాబు చేయాలన్నారు. రైతులకు జరిగిన అభివృద్ధి పనులపై వివరించాలని వ్యవసాయ అధికారులు హార్టికల్చర్ అధికా రులు పాల్గొనేలా చేయాలన్నారు. 4 న శాంతి భద్రతలపై స్నేహపూర్వకంగా ప్రజలతో కలిసిమెలిసి ఉండే పోలీసువారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించాలన్నారు. 5న విద్యుత్ విజయాలపై ప్రజలకు వివరించాలన్నారు. రైతులకు ఉచిత విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల సబ్ స్టేషన్లు తదితర వాటికై విద్యుత్ అధికారులు వివరించాలన్నారు.. 6న పారిశ్రామిక విప్లవం ఐటి కారిడార్ తదితర కార్యక్రమాలపై పరిశ్రమల శాఖ వివరించాలన్నారు. 7న అధికారులు ఇరిగేషన్ కార్యక్రమాల ద్వారా ప్రజలకు సాగునీటి వసతులు తదితర కార్యక్రమాలపై ప్రొజెక్టర్ ద్వారా వివరించాలన్నారు. 8న ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఊరూ ర చెరువుల పండుగ జిల్లాలోని 135 చెరువుల పరిధిలో టీం ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలని, బోనాలు బతుకమ్మ తో వెయ్యి మంది రైతులు ప్రజలు పాల్గొనేలా చేసి వారికి భోజనాలు పెట్టాలన్నారు. 9న సంక్షేమ సంబరాలలో డిఆర్డిఓ ఆర్డిఓ శాఖల ఆధ్వర్యంలో ఎంతమంది లబ్ది పొందారు జిల్లాలోని పూర్తి వివరాల సేకరించి వారిచే మాట్లాడించాలన్నారు.బీసీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యం లో కులవృత్తుల వారి వివరాలు సేకరించాలన్నారు. 10న సుపరిపాలన డిపిఓ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలు కొత్తగా ఏవేవి ఏర్పాట్లు అయ్యాయో వాటి పై కరపత్రాలు పంపిణీ చేసి జరిగిన అభివృద్ధి వివరించాలన్నారు.11 న కవి సమ్మేళనం, 12 నాడు జరిగే నూతన కలెక్టర్ ప్రారంభ కార్యక్రమానికి ఏర్పాట్లు ఘనంగా చేయాలనీ అధికారులకు ఆదేశించారు . 13తేదీ మహిళా సంక్షేమంపై రెండు నియోజకవర్గాలలోని మహిళల అభివృద్ధి పై ముగ్గురు అంగన్వాడి కార్యకర్తలు, ముగ్గురు ఆశా కార్యకర్తలు మహిళా ఉద్యోగులతో మాట్లాడించాలన్నారు.14న బస్తీ దవాఖాన ఏర్పాటు వల్ల లాభాల గురించి వివరించాలని ఉత్తమ అంగన్వాడీ ఏఎన్ఎం లకు డాక్టర్లకు నర్సులకు సన్మానం చేయాలన్నారు. 15న పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాలలో చేపట్టిన కార్యక్రమాలను గ్రామపంచాయతీల దగ్గర డిపిఓ ఆధ్వర్యంలో నిర్వహించి ప్రజలకు వివరించాలన్నారు.16న పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా మున్సిపాలిటీలలో నిర్వహించిన అభివృద్ధి పనులపై వివరించాలని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్యం పచ్చదనం కార్యక్రమాలపై మాట్లాడాలన్నారు. 17న గిరిజన ఉత్సవం, 18న తాగునీటి సరఫరా, 19 తెలంగాణ హరిత ఉత్సవం గ్రీన్ సిటీ, 20,21,22 తేదీన ప్రకారంగా దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు ఆయా శాఖలకు పంపాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో రాములు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



ధరూర్‌లో..


నారాయణపేటలో..

క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం

- ఎంపీపీ విజయ్ కుమార్



గట్టు : క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం అని ఎంపీపీ విజయ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని చాగదోని గ్రామంలో ఎంపీపీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సీపీఎల్ చాగదోని ప్రీమియం లీగ్ సీజన్ వన్, క్రికెట్ టోర్నమెంటు ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆటలు శరీరక దృఢత్వాన్ని ఉంచడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయని అన్నారు.మానసిక ఉల్లాసంతో పాటు శరీరదారుఢ్యం అవసర మన్నారు. దేశ అభివృద్ధి క్రీడా రంగం కూడా ఒక భాగం అన్నారు. మొదట ఆడిన టీమ్స్ నైట్ రైడర్స్ , ఎస్ ఆర్ చాలెంజర్ జట్ల మధ్య పోటీని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బుడ్డప్ప ,మాజీ సర్పంచ్ శంకరన్న , జీ. నరసింహులు,తిమ్మప్ప శివప్ప ,సుదర్శన్ ,నర్సింహులు, ప్రవీణ్, మహేష్ ,గ్రామస్తులు, గ్రామాధికారులు తదితరులు పాల్గొన్నారు.

పంపిణీకి సిద్ధంగా మొక్కలు



ధన్వాడ : వర్షాకాలం ప్రారంభమవుతుండడంతో ప్రధాన రోడ్డు పక్కన ఉన్న కొల్లంపల్లి సెంట్రల్ నర్సరీలో వేప, కానుగ, చింత, అల్లనేరేడు, బాంబు, గన్నేరు తదితర మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. హరితహార కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాయని నర్సరీ నిర్వాహకులు తెలిపారు.

పోలీస్ ప్రజావాణికి ఆరు ఫిర్యాదులు : డీఎస్పీ

నారాయణపేట టౌన్ : సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కార్యాలయంలో డీసీఆర్బీ డీఎస్పీ వెంకటేశ్వరరావు నిర్వహించారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి ఆరు ఫిర్యాదులు వచ్చినట్లు డీఎస్పీ తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్లో పెట్టకుండా పరిశీలించాలని పోలీసు అధికారులకు సూచించారు. భూములకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని డీఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్క రించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్లో ఎటువంటి ఫిర్యాదులయినా పెండింగ్లో ఉంటే పెండింగ్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పోలీసు అధికారులు బాధితులకు ప్రత్యక్షంగా ఫోన్ ద్వారా తెలుపి పిటిషన్‌కు సంబంధించి ఫీడ్ బ్యాక్‌ను తెలుపుతూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. ప్రజల మన్ననలు పొందే విధంగా పోలీసులు విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర సమయంలో పోలీసు వారి డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు.



వికలాంగులకు ఐదుశాతం రిజర్వేషన్ కల్పించాలి

నారాయణపేట టౌన్ : వికలాంగులకు సంక్షేమ పథకాల్లో ఐదుశాతం రిజర్వేషన్లు కల్పించాలని వికలాంగుల హక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుబాబు అన్నారు. సోమవరం నారాయణపేట జిల్లా కేంద్రంలో సత్యనారాయణస్వామి దేవాలయం ఆవరణలో జరిగిన జిల్లా శిక్షణ తరగతులలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర అవతరణ దశాబ్దీ ఉత్సవాలు 2023 జూన్ 2నుంచి 22 వరకు అట్టహాసంగా జరపాలని నిర్ణయించిందని, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక స్వాగతిస్తూన్నదని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా జరుపుతున్న ఉత్సవాల్లో అన్ని వర్గాలు, సామజిక తరగతులు, ప్రభుత్వ పథకాలపై 21రకాల కార్యక్రమలు చేయాలని నిర్ణయించడం హర్షణీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 12శాతం ఉన్న వికలాంగులకు దశాబ్దీ ఉత్సవాలలో స్థానం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం గత 10 సంవత్సరాలలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని బట్టి అర్థం అవుతుంది. ఎన్పి ఆర్డి జిల్లా అధ్యక్షులు కే. కాశప్ప అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా వికలాంగుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రచారం చేసే వారికి దశాబ్దీ ఉత్సవాలలో వికలాంగులను విస్మరించిందని కన్పించడం లేదా?. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దశాబ్దీ ఉత్సవాలలో ప్రత్యే కంగా ఒక్క రోజు వికలాంగుల వేడుకలు జరపాలని డిమాండ్ చేసారు. వికలాంగుల పింఛన్ రూ.10 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు వెంకట్రామిరెడ్డి, బాల్‌రాం, ఎన్పిఆర్డి నారాయణపేట పట్టణ అధ్యక్ష శ్రీనివాస్, కార్యదర్శి బాల్ రాజ్, దామరగిద్ద మండల అధ్యక్షులు గజలప్ప, కార్యదర్శి నర్సప్ప. నారాయణపేట మండలాధ్యక్షులు ఖతల్. కార్యదర్శి హన్మంతు రెడ్డి మాగనూరు మండల అధ్యక్షు లు బాబు మట్లాడారు. ఈ కార్యక్రమంలో బస్వరాజ్,పెంటయ్య, రవి మధ్యాహ్న బోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య, ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు రవి పాల్గొన్నారు.

